క్లుప్తంగా

పాఠశాలలో వేదిక ఏర్పాటు



వేదిక వద్ద పూర్వ విద్యార్థులు

సంజామల: స్థానిక ప్రభుత్వ పాఠశాలకు 1986–87 పదో తరగతి బ్యాచ్ విద్యార్థుల సహకారంతో పాఠశాలలో వేదిక నిర్మించారు. ఈ మేరకు స్వాతంత్య్రం దినోత్సవం సందర్భంగా శుక్రవారం నూతనంగా నిర్మించిన వేదికను ఎంఈఓ రమణారెడ్డి, పూర్వ విద్యార్థులు తోట రామక్రిష్ణారెడ్డి, ఎరమల, సత్యనారయణ, సుబ్బారెడ్డి,చక్రపాణి ప్రారంభించారు.

విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

సంజామల: మండలంలోని కానాల గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఓ బాలికలకు సంజామల కెనరా బ్యాంక్ మేనేజర్ తరుణ్ కుమార్ శుక్రవారం నగదు ప్రోత్సాహకం అందజేశారు. ఎస్సీ కేటగిరి 6,7 విద్యార్థులకు రూ.3 వేలు, 8,9,10వ తరగతుల విద్యార్థులకు రూ.5 వేల చొప్పున అందిచారు.

డీలర్ మృతి

కొలిమిగుండ్ల: మండలంలోని కనకాద్రిపల్లె గ్రామానికి చెందిన చౌకదుకాణ డీలర్ సూరపు రెడ్డి రాజగోపాల్‌రెడ్డి (70) అనారోగ్యంతో కోలుకోలేక ఆసుపత్రిలో శుక్రవారం మృతి చెందా డు. 40 ఏళ్ల నుంచి ఆయన డీలర్‌గా వ్యవహరిస్తున్నాడు. వరుసకు మనువడు అయిన బీటెక్ అభ్యసించే అఖిలేశ్వరరెడ్డి ఇటీవల నరాలకు ఇన్‌ఫెక్షన్ సోకడంతో మృతి చెందాడు. అప్పటి నుంచి మానసికంగా కుంగిపోయాడు. దీంతో అనారోగ్యంగా ఉండటంతో కుటుంబ సభ్యులు కర్నూలులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడే చికిత్స పొందుతూ కన్ను మూశాడు.

విద్యార్థులకు బహుమతులు



విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న రంగనాథరెడ్డి దంపతులు

కొలిమిగుండ్ల: స్థానిక కస్తూర్బా పాఠశాలలో 2024–25 విద్యా సంవత్సరంలో పదో తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థినులకు కొలిమిగుండ్లకు చెందిన రంగనాథరెడ్డి, వనిత దంపతులు శుక్రవారం బంగారు బహుమతులు అందజేశారు. దాతలను ఎంఈఓ అబ్దుల్ కలాం సన్మానించారు.

శుభకార్యం

బనగానపల్లె : స్థానిక ఆంజనేయస్వామి దేవాలయంలో శుక్రవారం అవుకు మండలం మెట్టుపల్లె గ్రామానికి చెందిన కె. వెంకటనారాయణ కుమారుడు పెద్ద వెంకటేశ్వర్లు వివాహ శుభకార్యంలో మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. అవుకు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

బనగానపల్లె రూరల్ : వినాయకచవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం సాయంత్రం పట్టణంలోని పాదుపు భవనంలో వినాయక చవితి ఉత్సవాలపై వివిధ శాఖల అధికారులు, కేంద్ర గణేష్ మహోత్సవ సమితి సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గంలో గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరిగేందుకు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీవో నరసింహులు, తహసీల్దార్ నారాయణరెడ్డి, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ రాధిక, సీఐలు ప్రవీణ్‌కుమార్,మంజునాథ్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు, వైద్యులు, ఉత్సవ కమిటీ గౌరవాధ్యక్షుడు శీనయ్య, అధ్యక్షుడు మల్లారెడ్డి పాల్గొన్నారు.

రైల్వేలైన్ కాపర్ వైర్ చోరీ

కొలిమిగుండ్ల: సంజామల వద్ద నుంచి కల్వటాల సమీపంలో రామ్‌కో సిమెంట్ ఫ్యాక్టరీ వరకు జరుగుతున్న రైల్వేలైన్ నిర్మాణ పనుల వద్ద ఉన్న కాపర్ వైర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసినట్లు సీఐ రమేష్‌బాబు శుక్రవారం తెలిపారు. కొద్ది రోజుల నుంచి రైల్వేలైన్ నిర్మాణ పనులు సాగుతున్నాయి. గత నెల 15న రాత్రి సమయంలో రైల్వే లైన్ వద్ద గుర్తు తెలియని వ్యక్తులు 425 మీటర్ల కాటేనరి కాపర్ వైర్, 306 మీటర్ల కాంటాక్టు కాపర్ వైర్‌ను దొంగలు అపహరించకపోయారు. వాటి విలువ రూ.8 లక్షలు ఉంటుందన్నారు. త్రిమూర్తి హైటెక్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెని సూపర్ వైజర్ ముక్క వెంకటనాథ్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ వివరించారు.

సేవలతోనే గుర్తింపు

బేతంచెర్ల: ప్రతి ప్రభుత్వ ఉద్యోగి బాధ్యతగా విధులు నిర్వహిస్తే మంచి గుర్తింపు లభిస్తుందని నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి అన్నారు. ఇటీవల బదిలీపై వెళ్లిన సచివాలయ ఉద్యోగులు, ఉత్తమ సేవలు అందించిన నగర పంచాయతీ సిబ్బందిని శుక్రవారం నగర పంచాయతీ కార్యాలయంలో కమిషనర్ హరి ప్రసాద్ ఆధ్వర్యంలో వార్డు కౌన్సిలర్లతో కలిసి ఘనంగా సత్కరించారు.

మురిసిన మువ్వన్నెల జెండా

మువ్వన్నెల జెండా వాడవాడలా మురిసింది. చిన్నారుల చేతుల్లో రెపరెపలాడింది. ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలపై తణుకులీనింది. స్వాతంత్య్ర దినోత్సవాలు శుక్రవారం డోన్ నియోజకవర్గంలో అంగరంగ వైభవంగా సాగాయి. ఉదయమే విద్యార్థులు తెల్లటి దుస్తులు ధరించి మూడురంగుల జెండాలను చేతబూని పాఠశాలలకు చేరుకున్నారు. జెండా వందనం తర్వాత భారత్ మాతా కీ జై నినాదాలతో ర్యాలీలు నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. స్వాతంత్య్ర సమరయోధుల వేషధారణల్లో ఆకట్టుకున్నారు. ఎందరో స్వాతంత్య్ర సమర యోధుల త్యాగఫలమే స్వాతంత్య్రమని అతిథులు విద్యార్థులకు తెలియజేశారు. వారి అడుగుజాడల్లో యువత నడవాలని సూచించారు. – డోన్ టౌన్

● ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు



డోన్‌లో జెండా ఆవిష్కరిస్తున్న డీఎస్పీ శ్రీనివాసులు



కోవెలకుంట్ల: జెండా ఆవిష్కరిస్తున్న వైస్ ఎంపీపీ షాజహాన్



మహాత్మా గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ మానసవీణ, అధికారులు



ఆకుమల్లలో జెండా ఆవిష్కరిస్తున్న ముస్లింలు



విన్యాసాలు చేస్తున్న విద్యార్థులు



జిందాల్ మైన్స్ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న ఉద్యోగులు



బేతంచెర్లలో జెండా వందనం చేస్తున్న తహసీల్దార్ నాగమణి, సిబ్బంది, పోలీసులు



డోన్ సబ్ కోర్టు ఆవరణలో జెండా వందనం చేస్తున్న సీనియర్ సివిల్ జడ్జి దివాకర్

డోన్‌లో స్వాతంత్య్ర దినోత్సవాలు ఘనంగా జరిగాయి. ఎంపీడీఓ ఆఫీసులో ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. ఎంఈఓ ప్రభాకర్, అగ్నిమాపక కేంద్రం అధికారి రంగస్వామిగౌడ్, సబ్ రిజిస్ట్రార్ మహబూబ్‌బాషా, విద్యుత్ ఈఈ కమలాకర్‌రావు, ఆర్టీసీ డిపో మేనేజర్ శశిభూషణ్, ఎల్ఐసీ మేనేజర్ అయ్యలన్న, డీఎల్‌టీఓ నరసింహారెడ్డి, సీఐలు ఇంతియాజ్‌బాషా, రాకేష్, వరలక్ష్మి, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ క్రాంతికుమార్ తమ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. అలాగే మండల పరిధిలోని విద్యాసంస్థల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు స్వాతంత్య్ర దినోత్సవాలను ఘనంగా నిర్వహించుకున్నారు.

● **డోన్:** డోన్ డీఎస్పీ శ్రీనివాసులు, ఆర్‌డీఓ ఆర్‌డీఓ నరసింహులు, సీనియర్ సివిల్ జడ్జి దివాకర్ తమ ఆఫీసుల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. అంబేడ్కర్ విగ్రహానికి సీఐ ఇంతియాజ్‌బాషా పూలమాల వేసి నివాళులర్పించారు.

● **బేతంచెర్ల:** తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నాగమణి, ఎంపీడీఓ కార్యాయంలో ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ కార్యలయంలో చైర్మన్ చలం రెడ్డి, కమిషనర్ హరిప్రసాద్, పోలీస్ స్టేషన్‌లో సీఐ వెంకటేశ్వర రావు, విద్యుత్ కార్యాలయంలో ఏడీ మధుసూదన్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి సంబరాలు చేసుకున్నారు. కొమ్మారి కొట్టాల సమీపంలోని జిందాల్ మైన్స్ కార్యాలయంలోనూ స్వాతంత్య్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

● **ప్యాపిలి:** స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ లక్ష్మీదేవి, ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఇన్‌చార్జ్ ఎంపీడీఓవెంకటేశ్వర్లు,పీహెచ్‌సీలో వైద్యాధికారి రాహు ల్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ మధుసూదన్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.ప్రియదర్శిని,సరస్వతిశిశు మందిరం విద్యార్థులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.

● **డోన్:** డోన్ డీఎస్పీ శ్రీనివాసులు, ఆర్‌డీఓ ఆర్‌డీఓ నరసింహులు, సీనియర్ సివిల్ జడ్జి దివాకర్ తమ ఆఫీసుల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. అంబేడ్కర్ విగ్రహానికి సీఐ ఇంతియాజ్‌బాషా పూలమాల వేసి నివాళులర్పించారు.



బేతంచెర్ల పోలీస్ స్టేషన్‌లో జాతీయ జెండాకు గౌరవ వందనం చేస్తున్న సీఐ, ఎస్ఐ, పోలీసులు



విద్యుత్ శాఖ కార్యాలయంలో జెండా ఎగుర వేస్తున్న ఈఈ



దోన్‌లో జెండా వందనం చేస్తున్న ఆర్‌డీఓ నరసింహులు



బనగానపల్లెలో జెండా ఎగుర వేస్తున్న జడ్జి ప్రతిమ



సంజామల ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినుల విన్యాసాలు

కోవెలకుంట్ల: స్వాతంత్ర దినోత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం బనగానపల్లె నియోజకవర్గంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో న్యాయమూర్తి భాస్కర్, మార్కెట్ యార్డులో కార్యదర్శి నారాయణస్వామి, కోవెలకుంట్ల పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సీఐ హనుమంతు నాయక్, ఎక్సైజ్ కార్యాలయంలో సీఐ తకీబాషా, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పవన్‌కుమార్‌రెడ్డి, ఎంపీడీఓ కార్యాలయంలో వైస్ ఎంపీపీ షాజహాన్, మేజర్ పంచాయితీ కార్యాలయంలో ఈఓ ప్రకాష్‌నాయుడు జెండా ఎగురవేశారు. ఏడీఏ సుధాకర్, ఆర్అండ్‌బీ డీఈ గోవిందు, సబ్ రిజిస్ట్రార్ శివకుమార్, కోవెలకుంట్ల, రేవనూరు ఎస్ఐలు మల్లికార్జునరెడ్డి, భూపాలుడు, కమ్యూనిటీ హెల్త్‌సెంటర్ డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, రేవనూరు పీహెచ్‌సీ డాక్టర్ మహబూబ్ సుభాని తమ కార్యాలయాల్లో జెండాలు ఆవిష్కరించారు. ట్రాన్స్‌కో కార్యాలయంలో ఏఈ అనంతరావు , ఆర్టీసీ డిపోలో మేనేజర్ నాగరాజు, వెలుగు కార్యాలయంలో ఏపీఎం శేఖర్ జెండాభివందనం చేశారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ వేణు గోపాల్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ రమాదేవి, గురుకుల పాఠశాలో ప్రిన్సిపాల్ ఉమ, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో డోన్ డిప్యూటీ డీఈఓ వెంకట్రామిరెడ్డి పతాకాన్ని ఆవిష్కరించారు.

● **సంజామల:** ఎంపీడీఓ రామ సుబ్బయ్య, ఎంపీపీ పోచా రమాదేవి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అనిల్ కుమార్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ రమణయ్య, పశు ఏరియా ఆసుపత్రిలో పశుసంవర్ధక శాఖ ఏడీ డాక్టర్ కొండారెడ్డి, సంజామల ప్రభుత్వ పాఠశాలలో ఎంఈఓ రమణారెడ్డి,సంజామల సచివాలయంలో సర్పంచ్ గుండ రాజేశ్వరమ్మ జాతీయ పతాకాన్ని ఎగురువేశారు.

● **బనగానపల్లె రూరల్ :** ఎందరో మహానాయకుల త్యాగఫలితమే స్వాతంత్య్రం అని బనగానపల్లె జూనియర్ సివిల్ జడ్జి ప్రతిమ అన్నారు. శుక్రవారం మండలంలోని పలు ప్రభుత్వ కార్యాయాలు,పాఠశాలలు జూనియర్,డిగ్రీ కళాశాలల్లో స్వాతంత్య్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు.

● **కొలిమిగుండ్ల:** తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ ప్రసాదరెడ్డి తమ కార్యాలయాల్లో జెండాను ఆవిష్కరించారు. పోలీస్ స్టేషన్‌లో, నూరాన్ మసీదు ఆవరణలో సీఐ రమేష్‌బాబు జాతీయ జెండాను ఎగురవేశారు. రామ్‌కో సిమెంట్ ఫ్యాక్టరీ ఆవరణలో వేడుకలు జరిగాయి.



ముస్లింలతో కలిసి జెండా వందనం చేస్తున్న సీఐ



బనగానపల్లె డిగ్రీ కళాశాలలో రక్తదానం

వేడుకలను మరిచిన అధికారులు

బనగానపల్లె రూరల్ : పంద్రాగస్టు వేడుకలను ప్రతి ప్రభుత్వ కార్యాలయ అధికారులు విధిగా నిర్వహిస్తారు. అయితే శుక్రవారం స్థానిక మైనర్ ఇరిగేషన్ శాఖ అధికారులు విస్మరించడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.





కోవెలకుంట్ల: జెండా ఎగురవేస్తున్న ఏడీఏ సుధాకర్



కోవెలకుంట్ల: జెండా వందనం చేస్తున్న తహసీల్దార్ పవన్‌కుమార్‌రెడ్డి



కోవెలకుంట్ల: జెండా ఎగురవేస్తున్న మాజీ సైనికులు



సంజామల: జెండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ అనిల్‌కుమార్

టీడీపీ నాయకుల బాహాబాహీ

● ఆధిపత్య పోరుతో బీసీ వర్గంపై అగ్రవర్ణాల వర్గం దాడి

బేతంచెర్ల: మండల పరిధిలోని కొలుములపల్లె గ్రామ పంచాయతీలో టీడీపీ నాయకుల మధ్య ఆధిపత్య పోరుతో బాహాబాహీకి దిగారు. ఈక్రమలో బీసీ వర్గంపై మరో అగ్రవర్ణాల వర్గం దాడి చేశారు. ఈ ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. పూర్తి వివరాలు.. ఈనెల 14న ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి చేతుల మీదుగా కొలుములపల్లె గ్రామంతోపాటు మజారా గ్రామం బలపాలపల్లె రైతులకు యూరియా పంపిణీ చేశారు. అనంతరం కొలుములపల్లె గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు రామనాథం పెద్ద కుమారుడు జనార్దన్.. బలపాలపల్లె వారే యూరియా అంతా ఎత్తుకుపోతున్నారని అసహనం వ్యక్తం చేశారు. ఈక్రమంలో అక్కడికి వచ్చిన జనార్దన్ సోదరుడు జగదీష్‌పై బలపాలపల్లె గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు పోలూరు శ్రీనివాసులు రెడ్డి, వారి అనుచరులు మూకుమ్మడిగా దాడి చేశారు. మరుసటి రోజు శుక్రవారం కొలుములపల్లె గ్రామంలో జరిగిన స్వాతంత్య్ర దినోత్సవంలో బలపాలపల్లె గ్రామానికి చెందిన శ్రీనివాసులు రెడ్డి హాజరయ్యారు. దీంతో కొలుములపల్లె గ్రామానికి చెందిన రామనాథం తన కుమారుడిపై ఎందుకు దాడి చేశారని నిలదీశారు. మీరైనా పార్టీలో ఉండాలని, లేదా మేమైనా ఉండాలని శ్రీనివాసులు రెడ్డితో వాదోపవాదనలు చేశారు. పోలీసులు అక్కడికి చేరుకుని పంపించేశారు. దీంతో శ్రీనివాసులు రెడ్డి వెంటనే బేతంచెర్లకు వెళ్లిపోయాడు. రామనాథం, అతని కుమారులు జనార్దన్, జగదీష్ కూడా బేతంచెర్లకు చేరుకుని మండల నాయకుడు భీమేష్ రెడ్డి ఆఫీస్ వద్ద కుండగా శ్రీనివాసులు రెడ్డి తన అనుచరులతో కలిసి మరోసారి మూకుమ్మడిగా దాడి చేశారు. సమాచారం తెలుసుకున్న సీఐ వెంకటేశ్వరరావు, ఎస్ఐ రమేష్‌బాబు ఘటనా స్థలానికి చేరుకుని ఇరువర్గాలను చెదరగొట్టారు. ఇరువర్గాలు పోలీస్ స్టేషన్‌కు చేరుకుని ఒకరిపై మరోకరు ఫిర్యాదు చేసుకున్నారు. అయితే ఇరువర్గాలు అధికార పార్టీ వారే కావడంతో పోలీసులు కేసు నమోదు చేస్తారా లేక వదిలేస్తారా అనేది వేసి చూడాలి.

ఆటో విరాళం



పాఠశాల కమిటీ సభ్యులకు ఆటో అందజేస్తున్న దృశ్యం

బేతంచెర్ల: పట్టణంలోని సరస్వతి శిశుమందిర్ ఉన్నత పాఠశాలకు ఐ మోడరన్ హాస్పిటల్ డాక్టర్ గుండా అనిల్‌కుమార్ ఆటోను విరాళంగా అందజేశారు. విద్యార్థుల సౌకర్యార్థం రూ.5 లక్షల విలువ చేసే ఆటోను అందజేసిన దాతను పాఠశాల కమిటీ సభ్యులు గుండా గోపాల్, మధుమోహన్ రెడ్డి, వీరారెడ్డి, విజయుడు, మద్దిలేటిస్వామి, సుధీర్, మల్లికార్జున అభినందించారు.

శ్రీకృష్ణునికి గ్రామోత్సవం



శ్రీకృష్ణునికి గ్రామోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

బేతంచెర్ల: పట్టణ సమీపంలోని గోపాల కృష్ణ బృందావనంలో కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా శుక్రవారం అర్చకుడు చిరంజీవి ఆధ్వర్యంలో భక్తులు ప్రత్యే పూజలు చేశారు. సాయంత్రం ప్రత్యేకంగా అలంకరించిన రథంపై శ్రీకృష్ణుని విగ్రహాన్ని కొలువుంచి కోలాటం, సాంస్కృతిక కార్యక్రమాలతో గ్రామోత్సవం నిర్వహించారు. శనివారం కృష్ణాష్టమి వేడుకలలో భాగంగా చిన్నారులకు ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గూని నాగరాజు, మద్దిలేటి, వెంకట్, పద్మనాభుడు, వీరారెడ్డి పాల్గొన్నారు.

మాజీ మంత్రి బుగ్గన విస్తృత పర్యటన

డోన్: రాష్ట్ర ఆర్థిక శాఖ మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించారు. కొచ్చెర్వు గ్రామంలోని వైఎస్సార్‌సీపీ నేత నాగేశ్వరరావ్, చింతలపేట గ్రామంలోని రామక్రిష్ణారెడ్డి ఇళ్లలో జరిగిన వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతూ కోలుకున్న గోసానిపల్లె ఎంపీటీసీ సభ్యులు మాధవస్వామి సతీమణిని పరామర్శించారు. మాజీ మంత్రి వెంట రాష్ట్ర మీట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ శ్రీరాములు, ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ బద్దల రాజ్‌కుమార్, పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు సోమేష్ యాదవ్, మల్లికార్జునరెడ్డి, వలంటీర్ విభాగం జిల్లా అధ్యక్షులు పోస్టు ప్రసాద్, కొచ్చెర్వు పార్టీ నాయకులు మధురెడ్డి ఉన్నారు.

యువతి అదృశ్యం



వెంకటేశ్వరి (ఫైల్)

సంజామల: నొస్సం గ్రామానికి చెందిన గుర్రాల చెన్నయ్య కుమార్తె అదృశ్యమైన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్ఐ రమణయ్య తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన గుర్రాల చెన్నయ్య రెండో కుమార్తె గుర్రాల వెంకటేశ్వరి శుక్రవారం ఉదయం 6 గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో తల్లిదండ్రులు పలుచోట్ల విచారించినా ఆచూకీ తెలియకపోవడంతో సాయంత్రం పోలీసులను ఆశ్రయించారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

కృష్ణ జయంతిని జయప్రదం చేయండి

డోన్ టౌన్: పట్టణంలో శనివారం నిర్వహించనున్న శ్రీకృష్ణ జయంతి ఉత్సవాలకు యాదవ కుటుంబ సభ్యులు తరలి వచ్చి విజయవంతం చేయాలని యాదవ సంఘం నాయకులు శుక్రవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. శ్రీకృష్ణాష్టమి పురస్కరించుకుని ప్రభుత్వ ఐటీఐ ఎదురుగా ఉన్న శ్రీకృష్ణుని విగ్రహం వద్ద ఉదయం గోపూజ, అభిషేకాలు, అర్చనలు, జెండా ఆవిష్కరణ ఉంటుందని, అనంతరం ఉత్సవమూర్తికి గ్రామోత్సవం నిర్వహించనున్నామని తెలిపారు.

పార్టీ మారుతాననేది కల్పితమే



మాట్లాడుతున్న జీసీఆర్

కోవెలకుంట్ల: వైఎస్సార్‌సీపీని వీడి వేరే పార్టీలో చేరుతాననేది కల్పితమేనని కోవెలకుంట్ల మేజర్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్, వైఎస్సార్‌సీపీ నాయకుడు జీసీఆర్ సూర్యనారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం తన జన్మదిన వేడుకలను పురష్కరించుకుని ఆయన స్వగృహంలో వార్డు మెంబర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మా కుటుంబంపై ఎంతో నమ్మకంతో జెడ్పీటీసీ, సర్పంచ్, ఉపసర్పంచ్ పదవులు అప్పగించారన్నారు. ఆయన సహకారంతో మేజర్ గ్రామ పంచాయతీని అన్ని విధాలా అభివృద్ధి పథంలో నడిపించామన్నారు. కొన్ని ఆర్థిక లావాదేవీల కారణంగా కొంత కాలం నుంచి పార్టీకి దూరంగా ఉంటున్నామని చెప్పారు. దీన్ని ఆసరాగా తీసుకుని కొందరు తాను పార్టీ మారుతానని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. కాటసాని రామిరెడ్డికి తెలియకుండా తాను ఎలాంటి నిర్ణయం తీసుకోబోమని స్పష్టం చేశారు. ఏపీ ఎన్‌జీఓ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు గువ్వల రామకృష్ణారెడ్డి, రైతు సంఘం అధ్యక్షుడు కానాల రవీంద్రనాథరెడ్డి, జోళదరాశి సర్పంచ్ ఈర్నపాటి నాగేంద్ర, వైఎస్సార్‌సీపీ నాయకులు ఉప్పరి సుబ్బరాయుడు, రాంభూపాల్‌రెడ్డి, గడ్డం వరప్రసాదరెడ్డి, ధనికొండ నాగేశ్వరరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్డు పంపిణీ చేశారు.



● ఆకాశంలో హరివిల్లు

బేతంచెర్ల సమీపంలోని నంద్యాల రహదారిలో శుక్రవారం సాయంత్రం ఇంద్రధనుస్సు కనువిందు చేసింది. సూర్యుడు పడమర వైపు వెళ్తుండగా తూర్పు వైపు నుంచి ఆకాశం మేఘావృతమై చిరు జల్లులతో కూడిన వర్షం కురుస్తూ అరుదైన ఇంద్రధనుస్సు ఆకాశంలో ఆవిష్కృతమైంది. సుమారు అరగంట సేపు ఈ సుందర దృశ్యం ప్రయాణికులు, ప్రకృతి ప్రేమికులను కనువిందు చేసింది. – బేతంచెర్ల